## సిపిఐ శతాబ్ది ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ




2 లో

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

మంగళవారం | 30 | డిసెంబర్ | 2025

పేజీలు : 7

# కలహంసపై కనువిందు చేసిన రామయ్య



- గోదావరి ఒడిలో వైభవంగా తెప్పోత్సవం
- వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు
- బాణసంచా వెలుతురులు
- తిలకించి పులకించిన భక్తజనం
- హాజరైన పలువురు

**ప్రజాపక్షం/భద్రాచలం :** వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారామ చంద్ర స్వామివారు కలహంసపై పావన గోదారి తీరంలో విహరిస్తూ కనువిందు చేశారు. సోమవారం వైభవోపేతంగా సాగిన ఈ వేడుకను కనులారా తలకించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో గోదారి తీరానికి తరలివచ్చారు. స్వామి నదిలో విహరిస్తుండగా జై శ్రీరామ్ అంటూ భక్తులు చేసిన రామనామ స్మరణతో గోదారి తీరం భక్తి భావంతో ఊగిసలాడింది. ప్రతీ ఏటా ముక్కోటి పర్వదినానికి ముందు రోజు స్వామివారిని హంస వాహనంలో ఆసీనులను చేసి తెప్పోత్సవ వేడుక నిర్వహించడం ఇక్కడి సంప్రదాయం. రమారవి

మిగతా 2లో..

# పోరాట స్మృతులు..!

## -బలమైన ఉద్యమ పునాదులు వేసిన నేతలు




**ప్రజాపక్షం/ ఖమ్మం :** పోరాట స్మృతులు మరువలేనివి, మరుపురానివి. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం ఎందరో త్యాగధనుల పోరాట స్ఫూర్తితో బలోపేతమైంది. కమ్యూనిస్టు పార్టీలో చీలిక సంభవించిన నాడు ఖమ్మం జిల్లాలో నామ మాత్రంగా ఉన్న సిపిఐ నల్లమల గిరిప్రసాద్, పువ్వాడ నాగేశ్వరరావు, మహ్మద్ రజబ్అలీ, మను బోతుల కొమరయ్య, వాసిరెడ్డి వెంకటపతి, తూము ప్రకాశరావు, టిబి చౌదరి, కర్నాటి కృష్ణయ్య, దొండపాటి వెంకయ్య, తుళ్లూరి పెద్ద సత్యం, మియాజాని, రేగళ్ల చెన్నారెడ్డి, మేకల సంగయ్య లాంటి ఎందరో యోధుల కృషితో ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగింది. ఆనాడు సరైన రహదారి

మిగతా 2లో..

# ప్రజా ఆందోళనలు.. సంబుర ఏర్పాట్లు










## -నిత్య కార్యక్రమాలతో సిపిఐ

**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి 2025 సంవత్సరంలో ప్రజా ఆందోళనలు, శతాబ్ది సంబురాల ఏర్పాట్లలో తలమునకలైంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ఏర్పాట్లపై భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి నిమగ్నమైంది. గతేడాది డిసెంబర్ 26న పార్టీ శత వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించింది. ఇందిరానగర్‌లోని సిపిఐ పైలాన్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన భక్తరామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో సభను నిర్వహించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కలెక్టరేట్‌ను ముట్టడించింది. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేసింది. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో భారీ ప్రదర్శనను

మిగతా 2లో..

# తగ్గిన నేరాలు..పెరిగిన రోడ్డు ప్రమాదాలు




- 2,45 కోట్ల సొత్తు రికవరి
- సైబర్ కేటుగాళ్లకు చెక్
- రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి
- వార్షిక నివేదిక వెల్లడించిన సిపి

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** కమిషనేట్ పరిధిలో గత ఏడాది కంటే ఈ ఏడాది నేరాలు సంఖ్య కొంతమేర తగ్గినా రోడ్డు ప్రమాదాలు పెరిగాయి. వివిధ చోరీల్లో ప్రజలు నష్టపోయిన సొత్తులో గత ఏడాదితో కంటే ఈ ఏడాది రికవరీ శాతం పెరిగింది. సైబర్‌కేటుగాళ్లు ఈఏడాది గత ఏడాది కంటే ఈ ఏడాది రెట్టింపు దోచుకున్నారు. వారి ఆగడాలకు పోలీసులు చెక్‌పెట్టడంతో సొగానికి పైగా తిరిగి నగదు బాధితులకు అందించగా మరి కొంత వారి ఖాతాలను హోల్డ్‌లో ఉంచారు. విస్తృతంగా వాహనతనిఖీలు చేపడుతుండటంతో గంజాయి, ఇసుక, పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణకు పోలీసులు ప్రణాళికతో కట్టడి చేశారు. పోలీస్ గస్తి, పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో దుమ్మిలు, దొంగతనాలు తగ్గినప్పటికి అక్కడక్కడ జరిగిన చోరీల్లో నిందితులను సిసి కెమెరాల సహాయంతో పట్టుకున్నారు. మొత్తంగా ఈ ఏడాది నేరాలు అదుపులో ఉండగా రికవరీశాతం పెరిగింది. సోమవారం స్థానిక పోలీసు కమిషనర్ కార్యాలయంలో జరిగిన వార్షిక నేరసమీక్షలో పోలీసు కమిషనర్ సునిల్‌దత్ మీడియాకు వివరాలు వెల్లడించారు. పోలీసుయంత్రాంగం సమిష్టి కృషితో నేరాలు నియంత్రణలో ఉన్నాయన్నారు. చైన్‌స్నాచింగ్‌లు, దొపిడిలు, దొంగతనాలు, హత్యలు, హత్యాయత్నాలు గననీయంగా తగ్గాయన్నారు. గత ఏడాదితో పొలిస్తే చోరీసొత్తు 9శాతం ఎక్కువ రికవరీచేశామన్నారు. నేరాలు సైతం 11 శాతం ఎక్కువ చేధించామన్నారు. ఈఏడాది 9792 కేసులు నమోదు కాగా సొగానికి పైగా కేసులు పరిష్కారం కాగా మిగిలినవి విచారణలో ఉన్నాయన్నారు.

మిగతా 2లో..

# కలహంసపై కనువిందు చేసిన రామయ్య

(మొదటిపేజీ తరువాయి)
సా.4 గం.లకు సీతారామ చంద్రులతో పాటు లక్ష్మణ స్వామివారిని గర్భగుడిలో ప్రత్యేకంగా అలకంరించి రాజాధిరాజా వాహనంపై ఆశీలను చేసి గోదావరి తీరానికి తోడుకొచ్చారు. స్వామివారి పల్లకీ ముందు భజన బృంధాలు కోలాట నృత్యాలు సందడి చేశాయి. హంసవాహనంలో ప్రత్యేకంగా సిద్ధం చేసిన వైదికపై స్వామిని ఆశీనులను చేసి విశ్వక్షేణపూజ, పుణ్యహావచనంతో పాటు అభిషేకాలు నిర్వహించి హారతులు పట్టారు. అనంతరం స్వామి వారు విద్యుత్ దీపాల తో అందంగా అలంకరించిన హంసవాహనంలో ఐదు సార్లు నదీ విహారం చేశారు. ఓ ప్రక్క స్వామివారి జల విహారం మరో ప్రక్క బాణాసంచా వెలుగులతో గోదావరి తీరం పున్నమి కాంతులను విరజిమ్మింది. వెలుగులు విరజిమ్ముతున్న వేళ స్వామిని తిలకించిన భక్తులు పులకించి పోయారు. ఈ తెప్పోత్సవం కార్యక్రమానికి భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివనాయక్, స్థానిక ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్‌పి రోహిత్ రాజ్, ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, దేవస్థానం ఇఓ కే దామోదర్రావు, తహాశిల్దార్ దానియాల వెంకటేశ్వర్లు, ఆలయ వేదపండితులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఉత్తర ద్వార దర్శనం :** మంగళవారం స్వామివారి ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఇందుకోసం ఆలయంలో సీతారామ, లక్ష్మణ స్వాములను ప్రత్యేకంగా అలంకరించి పల్లకీలో ఉత్తర ద్వారం వద్దకు తీసుకొస్తారు. రామదాసు కాలం నుండి వస్తున్న ఆచారం ప్రకారం ముందుగా రెవెన్యూశాఖ ద్వారా తహశిల్దార్ ప్రత్యేక అభిషేకం నిర్వహించనున్నారు. తెల్లవారు ఝూమున సరిగ్గా 5గం. సమయంలో స్వామివారి భక్తులకు ఉత్తర ద్వారం నుండి దర్శనమిస్తారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న జరిగే శతాబ్ది ఉత్సవ పోస్టర్‌ను సోమవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ వందేళ్ల సంబురాన్ని ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్నామని ఈ సభకు ఐదు లక్షల మందిని సమీకరిస్తున్నట్లు తెలిపారు. దేశం నలుమూలల నుంచి భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిథ్యం వహిస్తూ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నట్లు తెలిపారు. 40 దేశాల నుంచి సౌహార్ధ ప్రతినిధులు సైతం హాజరు కానున్నారని ఆయన తెలిపారు. జనవరి 18న ఖమ్మం నగరానికి నలు వైపులా నుంచి ప్రదర్శనలు ప్రారంభమై సాయంత్రం నాలుగు గంటలకు ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల మైదానంకు చేరుకుంటాయన్నారు. పార్టీ ప్రజా సంఘాలకు ప్రాతినిథ్యం వహిస్తూ ప్రత్యేక ఆకర్షణగా కళాకారులు ప్రదర్శనలో పాల్గొననున్నట్లు హేమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా 19 నుంచి 20 వరకు సిపిఐ జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా గ్రామ గ్రామానికి పార్టీ సందేశాన్ని చేరవేస్తున్నామని సభలు, సమావేశాల ద్వారా నేటి తరానికి పార్టీ చరిత్రను తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. పార్టీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, యాకన్న, ఆరెంపుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆందోళనలు.. సంబుర ఏర్పాట్లు











(మొదటిపేజీ తరువాయి)
నిర్వహించి కలెక్టరేట్‌ను ముట్టడించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జూలై మాసంలో సిపిఐ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జూలై 19, 20 తేదీల్లో మధిరలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లాలోని 20 మండలాలు, నాలుగు మున్సిపల్ పట్టణాలు ఖమ్మం కార్పోరేషన్‌కు ప్రాతినిథ్యం వహిస్తూ 680 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరయ్యారు. మహాసభలో నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. దండి సురేష్ కార్యదర్శిగా, జమ్ముల జితేందర్‌రెడ్డి సహాయ కార్యదర్శిగా, 33 మందితో కార్యవర్గాన్ని, 85 మందితో కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా జనవరి 18న చారిత్రిక సభను నిర్వహించేందుకు కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు నిమగ్నమయ్యాయి. అక్టోబర్ ఐదున ఖమ్మం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్‌లో వేలాది మందితో ఆహ్వాన సంఘ సమావేశాన్ని నిర్వహించారు. అప్పటి జాతీయ కార్యదర్శి కె. నారాయణతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పాండిచ్చేరికి సంబంధించిన సిపిఐ రాష్ట్ర బాధ్యులు హాజరయ్యారు. గడిచిన నెల రోజులుగా గ్రామ గ్రామాన శతాబ్ది ఉత్సవ సభ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఐదు వేల మందికి జన సేవాదళ్ కార్యకర్తలకు శిక్షణనిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో ఖమ్మం జిల్లా నిర్మాణ బాధ్యులు బాగం హేమంతరావు, కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి ల నేతృత్వంలో వివిధ సబ్ కమిటీలను ఏర్పాటు చేసి శతాబ్ది ఉత్సవ సభా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు.

# పోరాట స్మృతులు..!

(మొదటిపేజీ తరువాయి)
సౌకర్యాలు ఉండేవి కావు. ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితికి అప్పట్లో ఒక వాహనం మాత్రమే ఉండేది. ఆ వాహనంలోనే అప్పటి నేతలు నల్లమల గిరిప్రసాద్, పువ్వాడ నాగేశ్వరరావు, రజబ్ అలీ మొదలైన వారంతా తిరిగే వారు. బోనకల్ మండలంలోని రాయన్నపేట, కలకోట, బ్రాహ్మణపల్లి, ఆళ్లపాడు, మోటమర్రి మొదలైన గ్రామాలు సిపిఐకి కంచుకోటలా ఉండేవి. 1980 దశకంలో నల్లమల గిరిప్రసాద్, పువ్వాడ నాగేశ్వరరావు తదితరులు రాయన్నపేట సమావేశానికి వెళ్లారు. రాయన్నపేట, కలకోట గ్రామాల మధ్య ఉన్న వాగులో జీబు కూరుకుపోయింది. ఆ ప్రాంతంలో పరిస్థితులు కూడా ఉద్రిక్తంగా ఉండేవి. స్వయంగా పువ్వాడ నాగేశ్వరరావుతో పాటు ఇతర నేతలు దిగబడిన జీబును ఒడ్డుకు చేర్చేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. మంచి యవ్వన్నంలో ఉన్న పువ్వాడ ఆ జీబును సిపిఐ కార్యకర్తల సాయంతో దిగబడిన జీబును ఒడ్డుకు చేర్చారు. అప్పటి ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ చర్చనీయాంశంగా మారింది. పువ్వాడ నాగేశ్వరరావు 1982లో శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన తర్వాత తన ఎంఎల్‌సి కోటాలో తొలి ప్రాధాన్యతగా రాయన్నపేటకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు తన నిధుల నుంచి గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ ప్రాంతం కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటలా ఉండడంతో పువ్వాడ నాగేశ్వరరావు ఎంఎల్‌సి అయ్యేంత వరకు వివక్షతతో కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టలేదు. అప్పటి నేతలు ప్రజా ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు చేసిన కృషికి నిదర్శనమే పైన పేర్కొన్న చిత్రం.

# ఏఐసిసి ఇంచార్జి సుభాష్‌కి స్వాగతం



**ప్రజాపక్షం/వైరా:** వైరాకి వచ్చిన ఏఐసిసి ఇంచార్జి సుభాష్ యాత్రకి సోమవారం అయ్యప్ప స్వామి ఆలయం వద్ద స్వాగతం పలికిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. స్వాగతం పలికిన వారిలో పిసిసి మెంబర్ మహమ్మద్ జావిద్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సైజన్య, వైరా మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, రంగా జనార్ధన్, పమ్మి అశోక్, వీరంశెట్టి సీతారాములు, వెంగళ కృష్ణ, పెద్రోలు లక్ష్మయ్య, మరికంటి రాంగోపాల్, పల్లపు కొండలు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన నేరాలు..పెరిగిన రోడ్డు ప్రమాదాలు





(మొదటిపేజీ తరువాయి)
సైబర్ నేరగాళ్లు దొచ్చుకున్న సుమారు 4.5కోట్ల రూపాయల నగదును తిరిగి బాధితుల ఖాతాల్లో జమ అయ్యేలా చేయడంతో పాటు 1.5 కోట్ల రూపాయలు హోల్డ్ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. లోక్ అదాలత్‌లో 36,709 కేసులకు పరిష్కారం అయ్యాయన్నారు. ప్రాసిక్యూషన్ అధికారులు, పోలీసుల సమన్వయంతో దోషులకు శిక్షశాతం పెరిగిందన్నారు. ఈ ఏడాది రోడ్డు జరిగిన 928 రోడ్డు ప్రమాదాల్లో 332 మంది మృతిచెందారని మరో 809 మంది గాయపడ్డారని తెలిపారు. గంజాయి సేవించేవారిపై కేసులు నమోదు చేయడంతో గంజాయి సరఫరాను కట్టడి చేసినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ విదానాన్ని అమలు చేస్తున్నామని, నేరాలు జరిగే చోటుకి ఉన్నతాధికారులు పరిశీలను వెళ్లడంతో వాటి పరిష్కారంతో పాటు నేరాల కట్టడికి చర్యల చేపట్టామన్నారు. పోలీస్ పెట్రోలింగ్, వాహనాల తనిఖీలు, కమ్యూనిటీ కాంటాక్ట్, ప్రజల సమన్వయం కార్యక్రమాలు నిర్వహించడంతో నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగంలో అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో ఫింగర్‌ప్రింట్స్, ఇతర ఆధారాల సేకరణతో చోరీ సొత్తు రికవరీ చేయడంలో గణనీయమైన పురోగతి సాధించామన్నారు. జైలు నుంచి వచ్చిన పాతనేరస్తులు, చోరీ కేసుల్లో నిందితుల కదలికలపై నిఘాపెంచడంతో చోరిఘటనలను కట్టడిచేశామన్నారు. సిసి కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామం ప్రధానమన్నారు. ప్రతి కాలనీలో సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకురావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి లోపాలను సరిదిద్దుతూ భారీకెడ్లు, సిగ్నల్ లైట్లు, రేడియం స్టికర్లతో సైన్‌బోర్డులు, స్పిడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యాసంస్థల్లో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు ప్రసాద్‌రావు, రామానుజం, ఏసిపిలు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, వసుంధర యాదవ్, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/వైరా:** వైరాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడుర రేచర్ల నాగేశ్వరరావు, వెంకటేశ్వరి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి హైదరాబాద్‌లో ఆమె నివాసంలో ఆవిష్కరించారు. 2026వ సంవత్సరంలో రైతులు, కార్మికులు, ప్రజానీకం అందరూ సుఖసంతోషాలతో జీవనాన్ని కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ పిఏసీఎస్‌కు అవార్డు




**ప్రజాపక్షం/చింతకాని :** 2025 సహకార వారోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సహకార సంఘాలకు నాబార్డు వారు అందించే అవార్డుకు నాగులవంచ సహకార సంఘానికి ఎంపికైంది. సోమవారం హైదరాబాదులో ఈ అవార్డును సంఘం సిఈవో యాలమూడి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ నల్లమోతు శేషగిరి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సిఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘం ఇది రెండోసారి అవార్డు గెలుచుకోవడమని ఈ అవార్డు రావడానికి సహకరించిన రైతులకు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**-అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్లు**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా॥ పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఐతనబోయిన ఉమ సింగారెడ్డిపాలెం రెవెన్యూ నందు సర్వే నెం. 131, 132, 132/ఈ తమకు ఉన్న భూమిని రాజకీయ పలుకుబడితో కొంత మంది ఆక్రమించాలని చూస్తున్నారని తనకు న్యాయం చేయాలని దరఖాస్తు చేశారు. ఖమ్మం రూరల్ మండం ఏదులాపురంకు చెందిన నంద్యాల శ్రీనివాసరావు ప్రభుత్వ సీలింగ్ భూమి సర్వే నెం. 101, 104 లో 13 ఎకరాలను 13 మంది నిరుపేదలకు 1976లో ఇందిరా గాంధీ ప్రభుత్వం పంపిణీ చేసిందని అట్టి భూమిని కొంత మంది అక్రమించుకున్నారని ప్రభుత్వం స్పందించి భూమిని స్వాధీనం చేసుకుని పట్టాదారులకు తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సుబ్బమ్మ తన కుమారుడు 30 కుంటల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తనకు భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాకు చెందిన ఇస్లావత్ బుజ్జి తనకు సదరం సర్టిఫికెట్‌లో వికలాంగత్వం తప్పుగా నమోదు కావడం వల్ల దివ్యాంగుల పెన్షన్ ఆగిపోయిందని తనకు సరైన సర్టిఫికెట్ జారీ చేసి పింఛన్ వచ్చేలా చూడాలని కోరారు. దరఖాస్తులను పరిశీలించి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయా శాఖాల అధికారులను అదనపు కలెక్టర్లు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిఆర్‌డివో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో కామన్ ఎంట్రన్స్ టెస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



**-జనవరి 21లోగా దరఖాస్తు చేసుకోవాలి**

**-ప్రవేశ పరీక్షల గోడపత్రికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్లు**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని 2026 జనవరి 21లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్లు డా॥ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. కలెక్టరేట్‌లో గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన గోడపత్రికను అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి, బిసి, జనరల్ గురుకులాల బాలికల, బాలుర పాఠశాలల్లో 2026 27 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి, ఆరు నుంచి తొమ్మిది తరగతులలో (ఇంగ్లీష్ మీడియం) ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల వారు 2026 జనవరి 21 లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని మరిన్ని వివరాలకు https://tgcet.cgg.gov.in ను పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జెడ్పిసిఈవో దీక్షారైనా, డిఆర్‌డివో సన్యాసయ్య, సోషల్ వెల్ఫేర్ డిసివో జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల రిజర్వేషన్ల అమలులో రేవంత్ సర్కార్ విఫలం




**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ప్రజాపక్షం/ బోనకల్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో ఆర్భాటంగా ప్రకటించారని, కాని ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నిలదీశారు. రిజర్వేషన్లకు బిజెపి, ఆర్ఎస్ఎస్ పూర్తి వ్యతిరేకమన్నారు. సోమవారం బోనకల్ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన మధిర నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 సంవత్సరం పోరాటాలకు నిలయం కానున్నదని అన్నారు. అనేక రకాల సమస్యలు మన ముందుకు వస్తున్నాయన్నారు. వాటిని పోరాటాల ద్వారా పరిష్కారం చేసుకోవాలని, అందుకు సిపిఎం శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో పట్టు సాధించాలంటే మరెన్నో ప్రజా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతికార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వంపై 42శాతం రిజర్వేషన్ అమలు కోసం ఎందుకు పోరాటం చేయటం లేదని, బిజెపి మెడలు వంచి బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో కార్మికులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటన్న సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం విజయమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈసమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి పద్మ, జిల్లా నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, మండలాల కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** లారీ, కారు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ చైతన్యపురిలో నివాసం ఉంటున్న దీపక్‌కుమార్ అగర్వాల్ (47) రుహి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు సివిల్ ఇంజనీరింగ్ గా పని చేస్తున్నాడు. దీపక్‌కుమార్ తన కంపెనీలో పనిచేసే తోటి ఉద్యోగులు హరినాథ్‌రెడ్డి, ప్రతాప్, రామ హరిప్రధాన్, విశాల్, అమృత్ తో కలిసి కారులో అరకు వెళ్లి రెండు రోజుల అనంతరం తిరిగి హైదరాబాద్ వస్తుండగా సోమవారం తెల్లవారు జామున సుమారు ఐదు గంటల సమయంలో మండల పరిధిలోని వివిపాలెం కలెక్టరేట్ సమీపంలో ఆగి ఉన్న లారీని కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు దీపక్‌ను పరిశీలించగా అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. లారీ రోడ్డుపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఆపడం వల్లనే ప్రమాదం జరిగిందని దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మృతుని సోదరుడు గోపాల్ అగర్వాల్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. దీపక్ కుమార్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. దీపక్ మృతితో కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది.

# బహిరంగ సభకు తరలి రండి

**-సిపిఐ నగర కార్యదర్శి జానిమియా**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరగనున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక జెడ్పి సెంటర్‌తో పాటు పలు కూడళ్లలో ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలను పంచుతూ బహిరంగ సభ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ వందేళ్ల సుదీర్ఘ కాలంలో సిపిఐ ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిందన్నారు. నాటి పోరాటాలను మననం చేసుకుని భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు జనవరి 18న చారిత్రిక సభను నిర్వహిస్తున్నట్లు జానిమియా తెలిపారు. చరిత్రలో నిలిచిపోయేవిధంగా బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మినారాయణ, ఎస్‌కె సైదా, జ్వాలా నర్సింహారావు, కె. సతీష్‌రెడ్డి, ఈ.వెంకటేశ్వర్లు, శ్రీను, గోపి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధితులకు మంజూరైన చెక్కులను మండల పరిధిలోని కోయచలక గ్రామంలో పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఆర్థిక భరోసా కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధితులకు మంజూరైన చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మంగిశెట్టి విజయ్ రూ. 30వేలు, గుంటి లక్ష్మయ్య రూ. 25వేలు, చెరుకూరి సూర్యం రూ. 19వేలు, చెరుకూరి శివతేజ రూ. 15,500 మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలుసుపాటి శేషయ్య, ఉప సర్పంచ్ మాధంశెట్టి హన్మంతరావు, మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచందర్‌రావు, మాజీ సర్పంచ్ మేళ్లచెరువు రాంప్రసాద్, వార్డు సభ్యులు చెరుకూరి రమాదేవి, ముత్తయ్య, చెరుకూరి అనూష, కృష్ణారావు, బలుసుపాటి వెంకటేశ్వర్లు, నాయకులు అమరం అప్పారావు, చెరుకూరి జయరాజు, మాదాసు వెంకటేశ్వర్లు, మేళ్లచెరువు రమేష్, వెంకటేశ్వర్లు, రంగయ్య, సత్యనారాయణ, పరమయ్య, నాగేశ్వరరావు, హన్మంతరావు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.


# యూరియా కోసం రైతుల రాస్తారోకో



**ప్రజాపక్షం/ తల్లాడ :** రబీ సీజన్‌కు యూరియా కావాల్సిన అన్నదాతలు సోమవారం తల్లాడ వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించారు. యూరియా లేక పంటలు సాగు చేయలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నుండి ఎటువంటి హామీ ఇవ్వకపోవడంతో అన్నదాతలు తల్లాడలోని ప్రధాన రహదారి వద్ద రాస్తారోకో చేపట్టారు. యూరియా లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని, తక్షణమే యూరియాను తెప్పించాలని డిమాండ్ చేశారు. దీంతో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయమేర్పడింది. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ వ్యవసాయాధికారి ఎండి.తాజుద్దీన్ ఉన్నతాధికారులతో మాట్లాడి యూరియా రైతులందరికీ అందే విధంగా తెప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**- ఇద్దరి మృతి, ముగ్గురికి గాయాలు**



**ప్రజాపక్షం/ తల్లాడ :** సోమవారం తెల్లవారుజామున తల్లాడ మండలం మిట్టపల్లి సమీపంలోని శంకర్ దాబా వద్ద కల్లూరు నుండి తల్లాడ వైపు వస్తున్న కారు తల్లాడ నుండి కల్లూరు వైపు వెళ్తున్న లారీ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక తల్లాడ ఎస్సై(2) వెంకటేష్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన మరో ముగ్గురిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారులో మృతి చెంది ఇరుకుపోయిన మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కారులో ప్రయాణిస్తున్న వారు జాఫర్‌గాడ్ జనగాంకు చెందిన చిల్లర బాలకృష్ణ ( కార్ డ్రైవర్), రాయల అనీల్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన అజయ్, కొల్లిపాక క్రాంతి, గట్టు రాకేష్ అనే ముగ్గురు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. తల్లాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జనవరి నాలుగున పెన్షనర్ల సదస్సు




## -డైరీ ఆవిష్కరణ.. సీనియర్ పెన్షనర్లకు సన్మానం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇతర అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జనవరి నాలుగున సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ లు తెలిపారు. పెన్షనర్ల సంఘ సమావేశం సోమవారం స్థానిక కృషి భవన్‌లో పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మేరీ ఏసుపాదం పెన్షనర్ల సమస్యలు, పాలకుల వైఖరిని వివరిస్తూ ప్రసంగించారు. పాలకులు పెన్షనర్ల పట్ల వివక్ష పాటిస్తున్నారని దాదాపు 21 మాసాలుగా పెన్షనర్లకు రావాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించకపోవడం శోచనీయమన్నారు. సమావేశం పెన్షనర్ల సమస్యలపై చర్చించడంతో పాటు 2026 డైరీని ఆవిష్కరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా జనవరి నాలుగున పెన్షనర్ల సంఘం జాతీయ రాష్ట్ర నాయకులను సదస్సుకు ఆహ్వానించడంతో పాటు సీనియర్ పెన్షనర్లను సన్మానించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెద్దమాళ్ల సత్యనారాయణ, జల్లా వెంకటేశ్వర్లు, నాయకులు బోజడ్ల కృష్ణకుమారి, తాడి అంజలి, బెల్లం రాధాకృష్ణమూర్తి, పివిఆర్‌కె వి. ప్రసాదరావు, జి. మధుకర్‌రెడ్డి, సిహెచ్ సుధాకర్, ఎం. వెంకటరామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ‘ఆపరేషన్ స్మైల్ XII’ను విజయవంతం చేయండి

## - వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డిజి చారుసిన్హా



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** బాలకార్మికులు, తప్పిపోయిన, అక్రమ రవాణాకు గురైన చిన్నారులను రక్షించి పునరావాసం కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ‘ఆపరేషన్ స్మైల్ XII’ ను విజయవంతం చేయాలని అడిషనల్ డిజి చారుసిన్హా పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం ఈ మేరకు నిర్వహించిన విడియోకాన్ఫరెన్‌లో ఖమ్మం పోలీసుకమిషనరేట్ నుంచి అడిషనల్ డిసిపి అడ్మిన్ భోజా రామానుజం పాల్గొన్నారు. ఈసందర్భంగా సిన్హా మాట్లాడుతూ బాలకార్మికులు, చిన్నారులు దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకుని వాటిని బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి చిన్నారులకు విముక్తి కల్గించాలన్నారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాల్స్, దుకాణాల పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఆపరేషన్ స్మైల్‌లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంతో సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. అనేకమంది పిల్లలను దర్పణ్ సహాయంతో గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారన్నారు. మనరాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చామన్నారు. పిల్లలను అక్రమంగా తరలించే వారిపై ప్రత్యేక నిఘాఉంచాలాన్నారు. పోలీసు కమిషనర్ సునిల్‌దత్ ఆధ్వర్యంలో చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్‌లో ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ఏఎస్సైలు, ఇద్దరు కానిస్టేబుళ్లు వీరిలో ఒక మహిళా కానిస్టేబుల్‌తో కూడిన ఐదుగురు సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మైనర్లను ఇంటిపనుల్లో వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# రౌడిషీటర్లకు కౌన్సెలింగ్




**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** సబ్‌డివిజన్ పరిధిలోని రౌడిషిటర్లకు టౌన్ ఏసిపి రమణమూర్తి పోలీసు కమిషనర్ సునిల్‌దత్ ఆదేశాల మేరకు సోమవారం తనకార్యాలయంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా వారు ఉంటున్న నివాసం, చేస్తున్న వృత్తి, ఆదాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేరప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో జీవనం సాగించాలని మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. కాదని ఎవరైనా యధావిధిగా నేరాలకు పాల్పడితే పిడియాక్ట్‌లు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూముల కబ్జాకు పాల్పడే రౌడిషిటర్లు, రియాల్టర్‌లపై దృష్టిసారించినట్లు తెలిపారు. నగరంలో జరిగే నేరాల్లో ఎక్కువగా రౌడిషిటర్లే నిందితులుగా ఉంటున్నారని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుని దాడులకు దిగుతూ పోలీసు రికార్డుల్లోకి ఎక్కుతున్న నేపధ్యంలో వారిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. అందులో భాగంగా ముందస్తుగా ఈ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రౌడిషిట్ ఉన్న ప్రతి ఒక్కరిపై నిఘా ఉందన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో ఉన్న పాతనేరస్తుల డైరీని పరిశీలించి రౌడిషిట్ ఎత్తివేస్తున్నట్లు తెలిపారు. నేరాలు పునరావృతం అయితే తిరిగి రౌడిషిట్ ఓపెన్‌చేస్తామన్నారు. ఎక్కడైనా ప్రజలను రౌడిషిటర్లు ఇబ్బందులకు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని నగరవాసులకు పిలుపునిచ్చారు.

# డాక్టర్ బూసా విశాల్ దాతృత్వం



**ప్రజాపక్షం/మధిర :** తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మంలో జిల్లాస్థాయి మాథ్స్ టాలెంట్ టెస్టులో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపిక కానున్న విద్యార్థులకు ఆర్థిక చేయూతగా మధిర పట్టణ నివాసి,మడుపల్లి ఉన్నత పాఠశాల సీనియర్ గణిత ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావు కుమారుడు డాక్టర్ బూసా విశాల్ తన దాతృత్వాన్ని చాటి రూ.10వేలు టిఎంఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌కు అందించటం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో టాలెంట్ టెస్టు ద్వారా చక్కని ప్రతిభ చూపే నిరుపేద ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహంగా ఆర్థిక చేయూతనందిస్తున్న డాక్టర్ బూసా విశాల్‌కు, గణిత ఉపాధ్యాయులు బూసా కోటేశ్వరరావుకు మండల టిఎంఎఫ్ అధ్యక్షులు షేక్.చాంద్‌పాషా, టాలెంట్ టెస్టు కన్వీనర్ అహ్మద్‌ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మధిర మండలం నుంచి జిల్లాస్థాయిలో పాల్గొనున్న చిన్నారులు చక్కని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన సర్పంచ్ శెట్టిపల్లి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండల కెజి సిరిపురం గ్రామంలో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. అనంతరం శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు అంగన్‌వాడీలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం చిన్నారులకు ఎదిగేందుకు మంచి పౌష్టికాహారం అందిస్తుందని, వాటితో పిల్లల ఆరోగ్యాలు మెరుగుపరుస్తాయని అన్నారు. అలాగే ప్రభుత్వం విద్యార్థులకు బాలామృతం, యూనిఫామ్‌లు అందిస్తుందని, ఇట్టి కేంద్రాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.

# బోకెలకు బదులు నోట్‌బుక్స్‌తో శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** బుక్స్, పెన్స్, పెన్సిళ్లతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌కు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే అధికారులు ప్రభుత్వ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు బోకెలు, శాలువలకు బదులు నోట్‌బుక్స్,పెన్స్,పెన్సిల్స్ తీసుకుని రావాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతుని కుటుంబానికి బియ్యం వితరణ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మండల పరిధిలోని చిమ్మపుడి గ్రామంలో మృతుని కుటుంబానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి , మాజీ ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు బియ్యాన్ని వితరణ చేశారు. గత ఎనిమిదేండ్లుగా గుత్తా వెంకటేశ్వర్లు సమాజసేవ చేస్తూ గ్రామంలో ఎవరైనా మరణిస్తే కుల, మత, రాజకీయాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఇటీవల మృతిచెందిన గ్రామానికి చెందిన కొండం రవి కుటుంబాన్ని గుత్తా వెంకటేశ్వర్లు పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను సానుభూతి వ్యక్తం చేశారు. తన వంతు సాయంగా 50 కేజీల బియ్యాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్ల ముత్తయ్య, దేశగాని నర్సయ్య, దంతాల వెంకటేశ్వర్లు, మాజీ వార్డు సభ్యులు కాళింగి వీరబాబు, మద్దుల నాగేశ్వరరావు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ దీపాల ఏర్పాటు



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని రాంక్యాతండా గ్రామంలో వీధుల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. సోమవారం సర్పంచ్ తేజావత్ మూర్తి నాయక్ ఆధ్వర్యంలో పలు వీధుల్లో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ మూర్తి నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తారాచంద్, లక్ష్మ ణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం



**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడలో శ్రీ కృష్ణ మందిరంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం జరిగింది. గురుస్వామి తనుగుల మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం జరుగగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి), గాదె నర్సింహారావు, గుడుపల్లి పుల్లయ్య, సీతారామిరెడ్డి తదితరులు ఇరుముడి కట్టించుకుని శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్లారు. అనంతరం గ్రామీణ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

# ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేస్తున్న ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఈఓ కొత్తూరు జగన్మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారి ఆలయ వెనుక మెట్ల మార్గం వైపుగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఏర్పాట్లను ఖమ్మం కేఎస్‌ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నిర్మలకుమారి దంపతుల వితరణతో చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4.30గంటల నుండి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించినట్లు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగంచుకోవాలని కోరారు.

# అర్హులైన వారందరికీ సోలార్ ఉచిత విద్యుత్



**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధాన మంత్రి సూర్యధర్ ముక్త్ బిజీ యువజన పథకం కింద ప్రతి ఇంటికి 2కిలోవాట్స్ ఉచిత విద్యుత్‌ను సోలార్ ద్వారా అందించటం జరుగుతుందని గ్రామ సర్పంచ్ ఈది కనకదారా తెలిపారు. దీనికిగాను తెలంగాణ రెనోవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లిలో అర్హులైన లబ్ధిదారుల ఇళ్లకు సంబంధించిన మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా కుటుంబంలోను ఇంటికి సరిపడా విద్యుత్‌ను వినియోగించుకోగా మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏలూరు రమేష్, పెద్దపోలు సైదులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రక్షించవలసిన కంచె చేను మేస్తే ఎలా..?




**-ఫారెస్ట్ అధికారి ఇంట్లో అక్రమ కలప నిల్వలు..**
**-కలపను స్వాధీనం చేసుకొని రేంజ్ కార్యాలయానికి తరలిచిన అధికారులు**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** అటవీశాఖలో ఇంటి దొంగల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఫారెస్ట్ ప్లాంటేషన్లు మైదాన ప్రాంతాలుగా మారిపోతున్నాయి. కొందరు అటవీశాఖాధికారులే స్మగ్లర్లతో చేతులు కలిపి కలప అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎన్నో వస్తున్నాయి. కంచె చేను మేసిన చందంగా అటవీశా ఖాధికారుల తీరు కనిపిస్తోంది. ఎన్నిసార్లు కట్టడి చర్యలు చేపట్టినా కలప రవాణాకు అడ్డుకట్ట పడడంలేదు. కొందరు అధికారుల ధన దాహానికి టేకు, నారేప చెట్లు సైతం అంతరించిపోతున్నాయి. కంచె చేను మేస్తే అనే సామెతకి సరిగ్గా సరిపోయే ఘటన ఒకటి జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో రాత్రి చోటు చేసుకుంది. అడవి సంపదను రక్షించవలసిన ఒక ఫారెస్ట్ అధికారి అడ్డదారిన డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో కాపలా కాయ వలసిన ప్లాంటేషన్ టేకు చెట్లను మాయం చేసే పనిలో పడ్డాడు. కూలీలను పురమాయించి టేకు కలపను రాత్రిళ్ళు ఎవరికీ తెలియకుండా తన నివాసానికి చేరవేస్తూ కొత్త రకం అవినీతికి పాల్పడుతున్నాడని మండలంలో చర్చ జరుగుతుంది.

**అడవి సంపద లూటీ...**

జూలూరుపాడు రేంజ్ పరిధిలోని ఓ బీట్ ఆఫీసర్ అటవీ ప్లాంటేషన్లో ఉన్న టేకు కలప ఉండటంతో ఓ ఫారెస్ట్ అధికారి టేకు చెట్లపై కన్ను పడింది అని, అక్రమ సంపాదన కి తెర లేపుతూ టేకు చెట్లను నరికించి రాత్రులు తన నివాసంలో నిల్వ ఉంచి లక్షల్లో విలువచేసే టేకు కలపను లూటీ చేస్తూ జేబులు నింపుకునే ప్రయత్నంలో మునిగిపోయాడని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అటవీ సంపదను కొల్లగొట్టే ఆ ఫారెస్ట్ అధికారిపై ఇకనైనా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**అంతంత మాత్రంగానే అధికారుల చర్యలు...**

మండలంలో కొందరు అధికారులే అక్రమ కలప రవాణాకు పాల్పడుతున్నారు. టేకు చెట్లను కొట్టి అటవీ అటవీ సంపదను తరలిస్తున్నా. విషయం ఆ నోట ఈ నోట ఫారెస్ట్ ఉన్నతాధికారులకు చేరిన పెద్దగా పట్టించుకోవటం లేదని, తనిఖీల పేరుతో చిన్న స్థాయి అధికారులను పంపించడంతో వారిని కూడా ఆ అధికారి తప్పుదోవ పట్టించి అక్కడ చెట్లేవి లేదంటూ తప్పుడు సమాచారాన్ని అధికారులకు చేరవేస్తున్నారని, నామ మాత్రంగా కొన్ని మొద్దులు మాత్రమే పట్టుకొచ్చి చేతులు దులుపుకుంటున్నారని, ఎక్కువ మొత్తంలో కలప నిలువలు ఉన్న రెండు మూడు మోద్దులు రేంజ్ కార్యాలయానికి తరలించి చేతులు దులుపుకుంటున్నారని, ఎన్ని ఘటనలు చోటు చేసుకుంటున్న, చర్యలు చేపట్టడంలో అలసత్వం వహిస్తున్నారని ఉన్నతాధికారులే సరైన విధంగా తనిఖీలు నిర్వహించి సదరు ఫారెస్ట్ అధికారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు భావిస్తున్నారు.

# ఆశావహులను ఊరిస్తున్న మున్సిపల్, పరిషత్ ఎన్నికలు



**ప్రజాపక్షం/కల్లూరు:** మున్సిపాలిటీ పరిషత్ ఎన్నికలపై ఆశావహులు ఓ కన్నేసి ఉంచారు. మరి రెండు ప్రధాన పార్టీలు సిద్ధమవుతున్నట్లు చర్చలు కొనసాగుతున్నవి. మండలంలో పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కొంచెం వెనకాడిన ఈసారి మెలకువలతో పక్కా ప్రణాళికలతో పరిషత్, మునిసిపాలిటీని దక్కించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు, ప్రతిపక్షంకు మెరుగైన ఫలితాలు రావడంతో ఉత్సాహంగా ఉన్నా, అధికారి పార్టీ మాత్రం గట్టి పట్టుదలతో మండల పరిషత్ మున్సిపాలిటీని దక్కించుకునేందుకు అంతర్గత బహిర్గత ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు ప్రజల్లో చర్చలు కొనసాగుతున్నవి. ఆశావాహులు పోరుకు సై అంటే సైకు ఆర్థికంగా తయారవుతూ రిజర్వేషన్ బట్టి రంగంలో ఉండేందుకు ఇప్పటికే కదలికలు ప్రారంభించినట్లు అనుకుంటున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని చర్చలు జరుగుతుండగా గతంలో కష్టపడిన వారికి పంచాయతీ ఎన్నికలలో ఓటమిపాలైన వారికి పరిషత్ లో అవకాశము మరికొందరికి మున్సిపాలిటీలు అవకాశము కల్పించేందుకు జాబితాలు సిద్ధం చేస్తున్నట్లు నాయకుల్లో చర్చలు కొనసాగుతున్నవి. సహకార సంఘాల్లో నామినేటెడ్ పదవులకు ఆదేశాలు రావడంతో పార్టీలో కష్టపడ్డ వారికి పంచాయతీలో ఓటమిపాలైన వారికి పదవులు కట్టబట్టేందుకు సిద్ధమైనట్లు అధికార పార్టీలో చర్చలు కొనసాగుతున్నవి. మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా వార్డుకి అధికార ప్రతిపక్ష పార్టీలలో పోరులో ఉండేందుకు జాబితాలను కూడా చేసుకుంటున్నట్లు ఇరువురు పార్టీల్లో నాయకులు చర్చలు కొనసాగుతున్నవి. ఆశావహులలో ఎప్పుడో ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టిలో పడేందుకు ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవా కార్యక్రమాల్లో ఉంటూ పార్టీ ఆదేశాలతో కట్టుబడి ఉంటూ ఎమ్మెల్యే దృష్టిలో పడుతున్నారు. ఆ విధంగా ఆశావహులు పరిషత్, మున్సిపాలిటీ కోసం ఎదురుచూపులతో చూస్తూ ఉన్నారు. ఏది ఏమైనాప్పటికీ ఈసారి ఎన్నికలు హోరాహోరీగా పోటా పోటీగా పోటీగా ప్రతిష్టాత్మకంగా జరుగుతాయి.

# అద్దె పంచాయతీ భవనాలతో అష్ట కష్టాలు






**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామ పంచాయతీ భవనం అద్దె భవనంలో ఉండటంతో సౌకర్యాలు కొరత ఇరుకు గదులు ఉండటంతో గత ఐదు సంవత్సరాలుగా ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సభలు, సమావేశాలు, రికార్డులు నిర్వహణ, మెటీరియల్ ఉంచేందుకు సక్రమంగా గదులు లేనందున ఆ గ్రామ ప్రజలు గత ఐదు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు. గత ఐదు సంవత్సరాలు క్రితం తెలగవరం నుండి మర్లపాడు విడిపోగా మూడు సంవత్సరాలు పాటు పాఠశాల భవనంలో నిర్వహించారు. అనంతరం పాఠశాల భవనం నుంచి అద్దె భవనంలోకి నిర్వహణ మార్చారు. దీనివలన సభలు, సమావేశాలు నిర్వహణకు స్థలం కొరత, ఇరుకు గదులు ఇబ్బం దులుతో నానా కష్టాలు పడుతున్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలుపు తున్నారు. ఉపాధిలో భవనం మంజూరైన కూడా పిల్లర్ల దశలో తుప్పు పట్టి పాడవపోతున్నవి. నూతన పాలకవర్గంలోనైనా కొత్త భవనం నిర్మాణాలు కొనసాగి ఇబ్బందులు తొలిగితాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ సర్పంచ్ ను వివరణ కోరగా.. ఉపాధి హామీలు మంజూరైన నూతన భవనం పిల్లర్లు దశలో నిలిచిపోయి ఉందని దానిని అధికారులతో మాట్లాడి పూర్తి చేసేందుకు కృషి చేస్తానని సర్పంచ్ చిన్న కృష్ణ తెలిపారు. గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను కూడా దపాలు వారిగా పరిష్కరిస్తానని తెలుపుతున్నారు.

## చిన్నారిపై వీధి కుక్క దాడి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** వీధి కుక్క దాడిలో చిన్నారికి గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామం బీసీ కాలనీకి చెందిన రెండవ తరగతి చదువుతున్న 8 సంవత్సరాల కోట శరణ్య ఇంటి వెనుక భాగంలో తెలిసిన వారి ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా కుక్క శరణ్యపై అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచింది. కుక్క దాడి చేయడం భయపడిన చిన్నారి కేకలు వేయడంతో తల్లి కోట మణి కుక్కని తరిమి గాయపడిన చిన్నారిని పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. కుక్క దాడితో చిన్నారికి మోకాలి పై భాగంలో బలమైన గాయం అయిందని చికిత్స అందించామని ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది తెలిపారు. వీధి కుక్కలు, కోతులు బెడదతో పెనుబల్లి మండలంలో ప్రజలు, బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వాటి దాడులతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. మండలంలో ఏదో ఒకచోట కోతుల దాడులకు గురి అవుతున్నారు. కొత్తగా ఏర్పడిన పంచాయితీ పాలకవర్గం వీటిపై దృష్టి సారించి వీధి కుక్కలు, కోతుల గుంపుల నుండి కాపాడాలని కోతులను, కుక్కలను నిర్మూలించే చర్యలు చేపట్టాలని పెనుబల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

## వైన్స్ షాపులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్థానిక పట్టణంలో వైన్స్ షాపులలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ను కలిసి వినతి పత్రం అందించారు. మండలం లని బోదులబండ కు చెందిన బీజేవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేలకొండపల్లి పట్టణంలో ఉన్న వైన్స్ షాపుల నిర్వహాకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి దోచుకుంటున్నారని ఆరోపించారు. వైన్స్ షాపుల వద్ద రహదారుల వెంట వాహనాలు నిలపటం వలన రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టుషాపులునిర్వహిస్తున్నారని అన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. వెంటనే సమగ్ర విచారణ నిర్వహించిన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రమేష్, జీ.శ్రీను పాల్గొన్నారు.

## చెనా మాంజా విక్రయిస్తే చర్యలు

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** పక్షులతో పాటు ప్రజలకు ప్రమాదకరంగా మారిని చైనా మాంజాను విక్రయించినా, వినియోగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు కమిషనర్ సునిల్దత్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపద్యంలో యువత గాలిపటాలు ఎగురవేసేందుకు ఆసక్తి చూపుతారని దానికి సింథటిక్, గాజుపొడితో తయారైనా మంజాదారం వినియోగిస్తుంటారని దాని వాడకం వల్ల గాయాలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ప్రధానంగా పక్షుల గొంతు, రెక్కలు తెగిపొండంతో పాటు మనుషులకు గాయాలైతున్నాయన్నారు. నిబంధనలు పాటించకుండా చైనా మాంజాను విక్రయిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.

## మున్సిపాలిటీ కమిషనర్‌గా రామచంద్రరావు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ గా రామచంద్రరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీలో ప్రజా సమస్యలు స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని స్థానిక సమస్యలు పట్ల ప్రజలు కార్యాలయంలో నేరుగా కలవచ్చని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ సేవలు పట్ల ఆలస్యం నిర్లక్ష్యం ఇబ్బందులు ఉన్నట్లయితే నేరుగా కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు అని పేర్కొన్నారు. మున్సిపాలిటీ సేవల పట్ల నిరంతరం పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వీధిలైట్లు పారిశుద్ధ్యం ఫాగింగ్ తదితర సమస్యలను పరిష్కారానికి మున్సిపాలిటీలో 20 వార్డులు ఉన్నాయని వార్డులలో ప్రతి సమస్య పరిష్కారానికి తమ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు అని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలతో శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట మునిసిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావు ఉన్నారు.

## కల్లూరులో యూరియా యాప్ కష్టాలు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని రైతులు యూరియా యాప్ తో కష్టాలు పడ్డారు. మండల పరిధిలోని చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, బత్తులపల్లి , కొర్లగూడెం, కల్లూరు , విశ్వనాధపురం, రఘునాథగూడెం రైతు వేదికలలో రైతులు యూరియా యాప్ ద్వారా ఆన్లైన్ కాకపోవటంతో ఎదురుచూపులు చూస్తూ ఇబ్బంది పడ్డారు. దీనితో వ్యవసాయ శాఖ అధికారులు రైతు కార్డు ద్వారా యూరియా కూపన్లను అందించారు. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. యాసంగి సీజన్లో ప్రతి రైతుకి యూరియా అవసరం కాగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రైతులు రైతు వేదికలలో పడిగాపులు కాచారు. మండలంలోని 21 వేయి 900 మంది రైతులు యాప్ ప్రారంభం కోసం ఎదురుచూపులు చూశారు. చివరిసారిగా రైతు కార్డు ద్వారా యూరియా ఇవ్వొచ్చని ఆదేశాలతో ఇబ్బందులు తొలిగాయి.